తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు

- కొంపల్లి మున్సిపాలిటీ సర్వసభ్యసమావేశంలో చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

కొంపల్లి మున్సిపాలిటీ సమావేశంలో పలు సమస్యలపై చర్చిస్తున్న చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్లు, అధికారులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21: వేసవిలో కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా నిర్విరామంగా అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ అన్నారు. బుధవారం కొంపల్లి మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం కమిషనర్ శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రోడ్లు, మురుగునీటి కాలువలు, హరితహారం, కరెంటు, తాగునీరు వంటి ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల సౌకర్యాల కోసం రూ.6 కోట్ల 26.05 లక్షల నిధులను కేటాయిస్తూ సభ్యులు తీర్మానం చేశారు. కౌన్సిలర్లు లేవనెత్తిన పలు సమస్యలపై ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో చర్చించి సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే 80 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నామని, రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా రోడ్డు వెడల్పు, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా ట్రాఫిక్‌కు, వాహనదారులకు, కొంపల్లి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని, అందుకు అనుగుణంగా స్ట్రీట్ వెండర్స్‌కి ప్రత్యేక స్థలాన్ని చూపించేందుకు కౌన్సిలర్ చొరవ తీసుకోవాలని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

మాదాపూర్, ఫిబ్రవరి 21: ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఒత్తిడి లేని విద్యను అందించడంతో పాటు పేద విద్యార్థులను పోత్సహించేందుకు క్వాలిటీ థాట్ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, అనాకాడమీ భాగస్వామ్యంతో ఆన్లైన్ ప్లాట్‌ఫారమ్‌ను ఏర్పాటు చేసింది. సాఫ్ట్‌వేర్ శిక్షణ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న క్వాలిటీ థాట్ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, భారతదేశంలోని ప్రముఖ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫారమ్ అనాకడమీ హైదరాబాద్‌లో ఇంటర్ కాలేజ్ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెట్టడానికి ముందుకు వచ్చింది. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్డులోని క్వాలిటీ థాట్ బిల్డింగ్‌లో జేఈఈ అడ్వాన్స్డ్, జేఈఈ మెయిన్స్, నీట్ విద్యార్థుల కోసం బుధవారం క్వాలిటీ థాట్ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, అనాకాడమీ సంయుక్తంగా ప్రత్యేక కోర్సులను అందించేందుకు ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు రమణ భూపతి విచ్చేసి సిబ్బందితో కలిసి హాజరయ్యారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట 16, వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 25, కాకరకాయ 45, బీరకాయ 40, క్యాబేజి 27, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 21, కాలీఫ్లవర్ 18, దొండ 43, చిక్కుడు 45, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 23, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీరా 18, దోసకాయ 19, సొరకాయ 11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 60, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 20, చింతకాయ 60, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 50, ముల్లంగి (1) 4 నుంచి 8, మొరంగడ్డ 25, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 55 నుంచి 60, మునగకాయ(1) 8 నుంచి 10, పచ్చిబఠాని 50, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 140, వెల్లుల్లి 220, చింతపండు 140, కరివేపాకు 80.

కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొటర్

మౌలిక వసతుల కల్పనకు కృషి

పండాల సతీష్ గౌడ్

అల్లాపూర్,ఫిబ్రవరి21: స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. బుధవారం ఫతేనగర్ డివిజన్ పరిధి సమతానగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న కమ్యూనిటీహాల్ భవన నిర్మాణ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, నరసింహ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ బాబూరావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి జలమండలి జీఎం ప్రభాకర్‌రావును కలిసి బాలాజీనగర్ డివిజన్‌లోని తాగునీటి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నిధులు మంజూరై పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్లు ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 21

బీజేపీ బస్సు యాత్రను విజయవంతం చేయాలి

అల్లాపూర్, ఫిబ్రవరి 21: భారతీయ జనతా పార్టీ చేపట్టిన బస్సుయాత్ర ఈ నెల 24వ తేదీన కూకట్‌పల్లిలో ప్రవేశించనున్న నేపథ్యంలో కూకట్‌పల్లి అటల్‌జి భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టి.వీరేందర్ గౌడ్, బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరిశ్చంద్రారెడ్డి, మాల్కాజ్‌గిరి పార్లమెంటరీ కన్వీనర్ ఆర్‌కే శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. బీజేపీ విజయ సంకల్పయాత్ర (భాగ్యలక్ష్మి క్లస్టర్)మల్కాజ్‌గిరి పార్లమెంటరీ పరిధిలో ఈ నెల 24వ తేదీన బస్సుయాత్ర ప్రవేశించనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ విజిత్ వర్మ, జిల్లా కార్యదర్శి పుష్ప పటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగజాతిపై సీఎం రేవంత్‌రెడ్డి వివక్ష

జై భీం యూత్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): మాదిగ జాతిపై సీఎం రేవంత్‌రెడ్డి వివక్ష చూపుతున్నారని జై భీం యూత్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు నడిమిదొడ్డి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజికవర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని, కేవలం పాలకుల పాలనే అని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంపై పదే పదే ఆరోపణలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. మాదిగ జాతిపై కాంగ్రెస్ పార్టీ చూపుతున్న వివక్షపై త్వరలో రాష్ట్రంలోని దళిత సంఘాలతో సమావేశమై ఐక్య కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

ఆర్కిడ్స్‌లో ఇమాజిన్ హబ్

దుండిగల్,ఫిబ్రవరి21: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్(బాచుపల్లి)లోని ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 'ఇమాజిన్ హబ్'పేరిట నూతనంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల ల్యాబ్‌లను రాష్ట్ర పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ సెక్రెటరీ బి.భారతి లఖ్తినాయక్(ఐఏఎస్) బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల జోనల్ హెడ్ రవినాయక్, అకాడమిక్ వైస్‌ప్రెసిడెంట్ డా.కవితానాగపాల్, ప్రిన్సిపాల్ తబుస్సుమ్ జైదీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవం..

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ విలేజ్‌లో బుధవారం నిర్వహించిన శ్రీ మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు.

- కొండాపూర్, ఫిబ్రవరి 21

బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుక..

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ఠాపనలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో పాటు భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

- కొండాపూర్, ఫిబ్రవరి 21

మాతృభాషతోనే మానవ వికాసం

సమావేశంలో ప్రసంగిస్తున్న ఆచార్య వారిజారాణి

కొండాపూర్, ఫిబ్రవరి 21 : నీతి, నిజాయితీలతో పాటు మంచి నడవడికలను నేర్పేది మాతృభాషని, మాతృభాషతోనే మానవ వికాసమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ ఆచార్యులు పీ. వారిజారాణి అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మాతృభాష అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారిజారాణి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాతృభాషతోనే మానవ వికాసం సాధ్యమన్నారు. నీతి, నిజాయితీ, మంచి నడవడికలను నేర్పేది మాతృభాషేనన్నారు. అన్య భాషలెన్ని నేర్చుకున్నప్పటికీ తల్లి భాషలో ప్రావీణ్యుడు కాలేనివాడు విజ్ఞాన సముపార్జన చేయలేడన్నారు. అంతటి గొప్ప తల్లి భాష నేడు తల్లడిల్లుతున్నదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేలకొలది మాతృభాషలు కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయంటూ యునెస్కో హెచ్చరిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



ఆలయ ప్రతిష్ఠాపన ఉత్సవాలలో పాల్గొన్న కమిటీ సభ్యులు, భక్తులు

కొండాపూర్, ఫిబ్రవరి 21 : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్మోహర్ పార్క్ నేతాజీనగర్ కాలనీలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో మూడు రోజులుగా దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఆంజనేయ స్వామి, వినాయక స్వాముల ధ్వజస్తంభంతో పాటు కాలనీ బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలు గురువారం జరుగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులతో పాటు కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య అవగాహన సదస్సు

డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఎన్‌జీవో ఆధ్వర్యంలో హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌జీవో పాఠశాల విద్యార్థినుల కోసం శానిటరీ ప్యాడ్ వెండింగ్ యంత్రాన్ని విరాళంగా అందించింది. ఈ సందర్భంగా ప్రముఖ శిశు వైద్యురాలు డాక్టర్ దేవయాని విద్యార్థినులకు రుతుక్రమ విషయాలపై అవగాహన, పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రతను వివరించారు. ఎస్ఐ వెంకటేశ్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎన్‌జీవో ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

- మియాపూర్, ఫిబ్రవరి 21

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్

పట్టుబడిన గంజాయి ప్యాకెట్లతో నిందితులు రోహిత్‌మచ్చ, దుర్గాప్రసాద్, ఒమేశ్

దుండిగల్,ఫిబ్రవరి21: విద్యాసంస్థల పరిసరప్రాంతాలు, వలస కూలీలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను ఎంపిక చేసుకుని గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు, దుండిగల్ పోలీసులతో కలిసి పట్టుకున్నారు. వారి నుంచి రూ.2లక్షల 15వేలు విలువ చేసే 6.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. ఒడిస్సాకు చెందిన రోహిత్ మచ్చ(19), కూకట్‌పల్లి ప్రకాశ్‌నగర్‌కు చెందిన బోగి దుర్గాప్రసాద్(21), బొల్లారంలోని యాప్రాల్‌లో నివాసం ఉంటున్న కౌకూర్‌కు చెందిన పర్దేం ఒమేశ్‌లు విద్యాసంస్థల పరిసర ప్రాంతాలు, అదే విధంగా వలసకూలీలు నివాసముంటున్న ప్రాంతాలను ఎంపిక చేసుకుని కొంత కాలంగా గంజాయి విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు మంగళవారం రాత్రి నిజాంపేట్‌లోని ఓ కళాశాల రోడ్డులో ముగ్గురు వ్యక్తులు గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుకున్నారు. వారి నుంచి 6.4కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లను సీజ్ చేశారు. అనంతరం బాచుపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు ముగ్గురు నిందితులు రోహిత్‌మచ్చ దుర్గాప్రసాద్, ఒమేశ్‌లను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.



జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి బుధవారం రిటర్నింగ్ అధికారి దశరథ్‌కు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. రవీందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ బలపరిచినట్లు తెలిపారు.

- అల్లాపూర్, ఫిబ్రవరి 21

మహిళలకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన

మియాపూర్,ఫిబ్రవరి 21 : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయి మహిళా ప్రాంగణంలో లైట్ హౌజ్ కమ్యూనిటీ ఫౌండేషన్ తోడ్పాటుతో మహిళలకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలతో పాటు ఉపాధి కల్పన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాంగణం మేనేజరు లక్ష్మి బుధవారం తెలిపారు. ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, టాలీ, డిజిటల్ మార్కెటింగ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, డేటా ఎంట్రీ ఆపరేటర్, వీడియో మిక్సింగ్, సెక్యూరిటీ సూపర్‌వైజర్, సేల్స్ అసోసియేట్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన మహిళలు కోర్సులలో చేరేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల మహిళలు ఈ నెల 23వ తేదీ ఉదయ 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ప్రాంగణంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు, కోర్సుల వివరాలకు 86881 00660 నంబరులో సంప్రదించాలని మేనేజరు లక్ష్మి తెలిపారు.

12 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

అల్లాపూర్, ఫిబ్రవరి 21: పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్ఓటీ పోలీసులు దాడి చేసిన సంఘటన బాలానగర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నవీన్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ ఫేస్–1 కాలనీలోని ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 12 మందిని ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,76190 స్వాధీనం చేసుకుని బాలానగర్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా..

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆదిత్యా నగర్‌లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, ఫిబ్రవరి 21: శేరిలింగంపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్‌లోని ఆదిత్యానగర్ కాలనీలో రూ.43 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదాపూర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను అన్ని విధాల పరిష్కరిస్తానని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా వ్యవస్థను కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. అనంతరం ఈద్గాను పరిశీలించి ఈద్గా అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు సంబంధిత మసస్యలను కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆయన కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ ప్రశాంత్, జలమండలి డీజీఎం శరత్‌రెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వినతి

బాలానగర్ శోభన బస్‌స్టాప్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కూకట్‌పల్లి సర్కిల్ ఉపకమిషనర్ సి.హెచ్ కృష్ణయ్యను ఆయన కార్యాలయంలో కలిసి సీపీఎం పార్టీ బాలానగర్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పి.శంకర్ తదితరలు పాల్గొన్నారు.

- అల్లాపూర్, ఫిబ్రవరి21

జిల్లా దవాఖానలో కొనసాగుతున్న వైద్య పరీక్షలు

కొండాపూర్, ఫిబ్రవరి 21 : కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా దవాఖానలో ఉచిత వైద్య పరీక్షలు ప్రతి రోజు కొనసాగుతున్నాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిణిరెడ్డి అన్నారు. వైద్య పరీక్షల్లో భాగంగా బుధవారం 1132 జనరల్ టెస్టులను నిర్వహించారని, వీటితో పాటుగా 8 మంది కొవిడ్ పరీక్షలను చేయించుకున్నట్లు తెలిపారు. పాజిటివ్ కేసులు నమోదు కాలేదన్నారు.

ఆస్ట్రేలియా స్విన్‌బర్న్ యూనివర్సిటీతో సెయింట్ మార్టిన్ కళాశాల ఎంఓయూ

స్విన్‌బర్న్ యూనివర్సిటీతో ఎంఓయూ కుదుర్చుకున్న సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21: అంతర్జాతీయ స్థాయిలో విద్యానైపుణ్యాల్లో రాణించేందుకు దూలపల్లి సెయింట్ మార్టిన్ కళాశాల ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని స్విన్‌బర్న్ యూనివర్సిటీతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎం.లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన అవకాశాలను విద్యార్థులకు అందించేందుకు అంతర్జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలను అందించే దిశగా పేరుగాంచిన స్విన్‌బర్న్ యూనివర్సిటీతో అండర్ గ్రాడ్యుయేషన్‌స్థాయిలో ఫ్యాకల్టీ మార్పిడి, సహకార పరిశోధన రచనలు వంటి అనే టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను అందిపుచ్చుకునేందుకు గొప్ప అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో స్విన్‌బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ గ్లోబల్ రిలేషన్ అధికారి అడేలీనా, సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ జి.చంద్రశేఖర్‌యాదవ్, జి.జై.కిసాన్‌యాదవ్, ప్రొ.గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమార్‌పాత్ర తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయం రెండో వార్షికోత్సవం

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ



దాసాంజనేయస్వామి సహిత మల్లికార్జున స్వామి ఆలయ వార్షిక వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, ఫిబ్రవరి 21: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని దాసాంజనేయస్వామి సహిత మల్లికార్జున స్వామి ఆలయం రెండో వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పురప్రముఖులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కృపాకటాక్షంతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అభిలాషించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ ప్రారంభించారు. వేడుకల్లో దుండిగల్ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ తుడుం పద్మారావు, బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, బీఆర్ఎస్ నేతలు బెంబడిబుచ్చిరెడ్డి, నాచారం మురళీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

❖ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, ప్రజలు బుధవారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరిన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్సీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
CrL. P.No. 1524 OF 2023

Between:

1. Nananpaneni Sridhar, S/o. N.Shanka Rao, Aged about 50 Years, Occupation: Software Employee.
2. Nananpaneni Jhansi, W/o. N.Shanka Rao, Aged about 75 Years, Occupation: House Hold. Both Residence: HIG & 107, Flat No. 103, Sarayau Sadan Apartments, VI Phase, KPHB Colony, Kukatpally, Hyderabad. ...Petitioners

And

1. The State of Telangana. Through Public Prosecutor at High Court. For P S KPHB Hyderabad.
2. Kombathula Lakshmidhar @ Bobby, S/o. K.M. Prasad, Aged about 42 Years, Occupation: Business, R/o. Flat No. 1234, Forum Mall Back Side, 9th Phase, KPHB Colony, Hyderabad. ...Respondent

Whereas the above-named petitioners herein have filed the above Criminal Petition CrL.P.No. 1524 OF 2023 to quash the Proceedings in S.C.No. 399 of 2022 on the file of the Hon'ble Special Sessions Judge for Trial of Cases offences Under Section SC & ST Act Cum VII Additional District and Sessions Judge, Ranga Reddy District Court At L.B. Nagar The CrL.P.No. 1524 OF 2023 is posted for appearance of the above Named respondent No. 2 (Kombathula Lakshmidhar @ Bobby) and the said is directed to appear before the Hon'ble High Court along with counter if any otherwise the matter will be heard in the absence of the concerned.

(BY ORDER OF THE HON'BLE HIGH COURT OF TELANGANA)

V. KIRAN KUMAR,
K. SUNIL GOUD, Advocates
Phone: 9848912809, 9848933581,
H.No. 5-10-180/1, Hill Fort Road, Naubath Pahad, Hyderabad-500 004.